## ఘనంగా సోనియాగాంధీ జన్మదినం


# రోగులకు పండ్ల పంపిణీ



**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 9:–**తెలంగాణ ప్రధాత ఎఐసీసీ మాజి అద్యక్షులు సోనియగాంధీ జన్మదినాన్ని సోమవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాధన విషయంలో ఆమె తన జన్మదినం రోజు ప్రకటించిన ప్రత్యేక తెలంగాణ హామీని నెరవేర్చి ఆమె మాట నిలబెట్టుకోవడం ఆమె గొప్పతనానికి నిదర్శనమని తల్లి సోనియా గాంధీకి ఆమె జన్మదినం రోజున తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి ఆమెకు ఒక గిఫ్ట్ ఇచ్చామని ఆనాడు 65 వేలకోట్ల మిగులు బడ్జెట్ తో తెలంగాణను సోనియా గాంధీ ఇస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ వైన్స్ టెండర్ల డబ్బులను, ఔటర్ రింగ్ రోడ్, ఉద్యోగస్తుల జిపిఎఫ్ డబ్బులు లాంటివి ఎన్నో రకాలుగా 7.30 లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా మార్చి తెలంగాణను దివాలా తీయించిన సిఎంగా కెసిఆర్ దివాళ కోరుతనాన్ని చూయించారని అప్పుల తెలంగాణను చేతబట్టిన సిఎం రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు అసలు కట్టుకుంటూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ, గ్యాస్ సిలిండర్లకు 500 రూపాయలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగ, విద్య, ఉపాధి, వైద్య, రంగాలపై దృష్టి సారిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ బీసీ కులగణనను చేపట్టి తెలంగాణను ముందంజలో ఉంచారని అందుకు మేమంతా సంతోషిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, చిలుకూరి బాలకృష్ణ, గాయం ఉపేందర్ రెడ్డి ,పొదిల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పి.రాంలింగయ్య, మహబూబ్ అలీ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు బసవయ్య గౌడ్, పైడిమర్రి నరసింహారావు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సలీం, ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు ఆరిఫ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హజార్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ వార్డ్ ఇన్చార్జిలు, యువజన కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ వివిధ వార్డులు, గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





# నవభూమి

## నల్లగొండ

### అనుబంధం

10 డిసెంబర్,2024 మంగళవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## అక్రమంగా నమోదైన ప్రైవేట్ అధ్యాపకులను

# తొలగించాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీఓటర్‌జాబితాలో అక్రమంగా నమోదైన
- ప్రైవేట్ అధ్యాపకులను తొలగించాలి
- సబ్ కలెక్టర్ అమిత్‌కు టీఎస్ యుటిఎఫ్ నాయకుల ఫిర్యాదు



**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 9:–** వరంగల్, నల్గొండ, ఖమ్మం శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో అక్రమంగా నమోదైన ప్రైవేట్ అధ్యాపకులను తొలగించాలని సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టీ.నాగమణి, జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు జయరాజు, ప్రధాన కార్యదర్శి సాజిద్అలీ ఉపాధ్యక్షులు రజియాలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ నల్గొండ, ఖమ్మం శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్ నమోదు కార్యక్రమం ప్రారంభమై మొదటి దశ పూర్తయిందని ముసాయిదా జాబితా విడుదల చేయబడిందన్నారు. ముసాయిదా జాబితాలో ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఓటర్లుగా నమోదు కోసం దరఖాస్తు చేసి ఉన్నారన్నారు. దరఖాస్తులను నిబంధనలకు విరుద్ధంగా అనుమతించి ఓటర్ నమోదు చేసినట్లు దృష్టికి వచ్చిందని యుటిఎఫ్ నాయకులు సబ్ కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం ఇచ్చిన సర్వీస్ సర్టిఫికెట్ ను జిల్లా విద్యాశాఖ అధికారి కౌంటర్ సంతకం ద్వారా ధ్రువీకరించాలన్నారు. ప్రైవేట్ జూనియర్ కళాశాల అధ్యాపకుల సర్వీస్ సర్టిఫికెట్ను జిల్లా ఇంటర్ విద్యాధికారి కౌంటర్ సంతకం చేయాలని అదేవిధంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సర్వీస్ సర్టిఫికెట్ను రీజినల్ జైన్ డైరెక్టర్ కౌంటర్ సంతకం చేయాలన్నారు. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకుల సర్వీస్ సర్టిఫికెట్లపై యూనివర్సిటీ రిజిస్ట్రార్ కౌంటర్ సంతకం చేయాలని సూచనలోని ఉత్తరువు లోని రూల్ (4) చెబుతున్నాయన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల సర్టిఫికెట్లపై ఆయా అధికారుల కౌంటర్ సంతకాలు లేకుండానే అప్రూవ్ చేసినట్లుగా అనుబంధం-1ను పరిశీలించి, అర్హత లేని ఓటర్లను జాబితా నుంచి తొలగించవలసిందిగా కోరామని యుటిఎఫ్ నాయకులు తెలిపారు.

## సర్వ శిక్ష ఉద్యోగుల దీక్షలకు యుటీఎఫ్, ట్రస్మా

# తదితర సంఘాల సంఘీభావం



## అంగన్వాడి విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 09** యూనిఫామ్స్ ని విద్యార్థులకు అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్. భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం అంగన్వాడి 1 లో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై విద్యార్థులకు యూనిఫాం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వం అన్ని విధాలుగా సౌకర్యాలు ప్రభుత్వం కనిపిస్తుందని మూడు నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడీలు చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ప్రాథమిక ప్రధాన ఉపాధ్యాయురాలు పుష్ప లత, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సామల లక్ష్మమ్మ మృతికి పలువురు నివాళి

### సామల లక్ష్మమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి



**భూదాన్పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 09** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం మాజీ జడ్పిటిసి కోట పుష్పలత మాతృమూర్తి సామల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి హాజరై ఆమె మృతదేహానికి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతోపాటు మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పి ఎస్ ఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్క లింగస్వామి, బిఆర్ఎస్ పార్టీమండల, పట్టణ శాఖ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, సీత వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముత్యాల మహిపాల్ రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి కుడికాల అఖిల బలరాం, పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేష్ గౌడ్, యువజన నాయకుడు నోముల ఉపేందర్ రెడ్డి, ఉన్నారు.

## 14న లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

### ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్

**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 9:-** మిర్యాలగూడ పట్టణం డిసెంబర్ 14న జాతీయ మెగా లోక్ అదాలత్ స్థానిక కోర్టు సముదాయంలో నిర్వహించనున్నారని ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్ సోమవారం తెలిపారు. కక్షిదారులందరూ రాజీ పడదగిన కేసులలో రాజీ పడవలసిందిగా సుప్రీంకోర్టు చెబుతున్నది,రాజీమార్గమే రాజమార్గం ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లా అదనపు జిల్లా జడ్జి, సీనియర్ సివిల్ జడ్జి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అదనపు ఒకటో, రెండో జూనియర్ సివిల్ జడ్జిలు లోక్ అదాలత్ నిర్వహిస్తారని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### సర్వ శిక్ష ఉద్యోగుల దీక్షలకు యుటీఎఫ్, ట్రస్మా

# తదితర సంఘాల సంఘీభావం





**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 9:-** మిర్యాలగూడ మండలం నల్లగొండ జిల్లా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని ఈ నెల 6 నుండి సోమవారం వరకు మండల రిసోర్స్ కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. నాల్గవ రోజు రిలే నిరాహార దీక్షలలో ట్రస్మా ప్రైవేట్ యాజమాన్యం గాదె రవీందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి అమరేందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు, కే.కే జయరాజ్ జిల్లా సహాయక కార్యదర్శి, శ్రీపతి శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు పి.రాజు పట్టణ కోశాధికారి, అనంతుల సోమయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి సైదులు పాల్గొని సంఘీభావం తెలపడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘ అధ్యక్షులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, యుటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నుండి రాష్ట్ర కార్యదర్శి నాగమణి, జిల్లా కార్యదర్శి మోర్తాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కోడిరెక్క జయరాజు. ప్రధాన కార్యదర్శి సాజిద్ అలీ. ఉపాధ్యక్షురాలు ఎస్ కే రజియా బేగం. కార్యదర్శడి మహిత, శ్రీదేవి. కూడా పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గాదె రవీంద్రరెడ్డి, అమరేంద్రరెడ్డి, యుటీఎఫ్ నాయకులు శ్రీనివాస్రెడ్డి, నాగమణి, కొర్ర కృష్ణ కాంత్ నాయక్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష లో పనిచేయుచున్న కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని, సీఎం ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని, గత 20 సంవత్సరాలుగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చాలీచాలని జీతాలతో గడుపుతున్నారని, సుప్రీం కోర్టు కనీస వేతనం (మినిమం టైం స్కేలు) ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు 180 రోజులు ఇవ్వాలని, 60 సంవత్సరాలు నిండిన సమగ్ర శిక్ష ఉద్యోగికి మినిమం 20 లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, జీవిత బీమా 20 లక్షలు, ఆరోగ్య బీమా 20 లక్షలు, ఇవ్వాలని ట్రస్మా ప్రైవేట్ పాఠశాలల యూనియన్ తరపున అలాగే యుటిఎఫ్ సంఘం తరఫున ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ దీక్ష జిల్లా అధ్యక్షులు మంగా నిరంజన్ ఆధ్వర్యంలో సోమవారం చేశారు. ఈరోజు వరకు ప్రభుత్వం నుండి ఎటువంటి సానుకూల స్పందన రాకుంటే ఈ నెల 10 నుండి నల్లగొండ కలెక్టర్ ఆఫీస్ ముందు నిరవధిక సమ్మె చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు మంగ నిరంజన్ సీసీఓ గుండా హారిక ఎంఐ కోఆర్డినేటర్, సిఆర్పిలు గోవర్ధనచారి, శ్రీనివాసచారి, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు - కిరణ్ కుమార్, సుధా, వంశీకృష్ణ, అంజయ్య, నాగమణి, పుష్పలత, రేణుక, మోహన్, రేణుక, శ్రీదేవి, జ్యోతి, ఐఈఆర్టీ-జ్యోతి. కేజీబీవీ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ మెసెంజర్ లో పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

- సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్‌శ్రేణులు
- సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న శ్రేణులు





**భూదాన్పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 09** సోనియా గాంధీ తో చోరువ తో నే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమేర్పడిందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవకుమార్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి అన్నారు. పురపాలక కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పట్టణ, యువజన విభాగాల ఆధ్వర్యంలో నేతాజీ చౌరస్తా వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై పార్టీ శ్రేణులతో కలిసి వారు కేక్ కట్ చేసి అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పేదలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన పార్టీ ముమ్మాటికి కాంగ్రెస్ అని అది కూడా సోనియాగాంధీ ద్వారానే సాధ్యమైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుక్క దానయ్య, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, నాయకులు కర్నాటి బాలరాజ్,గునేగంటి వెంకటేష్ గౌడ్ , కుక్క కుమార్, యువజన విభాగం పట్టణ ప్రధాన కార్యదర్శి జింకల జై సూర్య, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చేరాల సుధీర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గ్యారసందీప్, ఉపాధ్యక్షులు , కర్నాటిగణేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు వర్కాల భాను, మహిళ కార్మిక సంఘం డైరెక్టర్ గుర్రం హేమలత, నాయకురాలు సొల్లు మమత, యువజన విభాగం నాయకులు పెద్దల సుధాకర్, జింకల కుమార్, సాయి, ఎజాజ్, బాల నరసింహ, ముప్పిడి శీను ఎడ్ల లింగస్వామి, తదితరులు ఉన్నారు.

# మ్యాన్ హెూల్ కోసం గుంతతవ్వారు... నిర్మించడం మరిచారు

## ప్రమాదవశాత్తూ పడతారని ప్రజల ఆందోళన



**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 9:–** మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ ఎస్పీ ఫంక్షన్ హాల్, మస్జిద్ సమీపంలో రోడ్డుపై మ్యాన్ హెూల్ నిర్మించేందుకుగాను రెండు నెలల క్రితం పెద్ద గుంతను తవ్వారు.. పెద్ద పైపులను ఏర్పాటు చేశారు, మ్యాన్ హెూల్ నిర్మించే విషయం మరిచారు. దీంతో ఆ రోడ్డుపై నుంచి వెళ్లే ద్విచక్ర వాహనదారులు పాదాచారులు ఇబ్బంది పడుతున్నారు. భారీ గుంత అతి సమీపంలోనే ఫంక్షన్ హాల్ ఉండడంతో శుభకార్యాలకు కారు, వాహనాలపై వచ్చే ప్రజలకు రోడ్డు గుంత వల్ల రాకపోకలు కొనసాగించలేక పలు అవస్థలు గురవుతున్నారు. నిత్యం ఈ రోడ్డు నుంచి నడిచే పాదచారులు, వాహనదారులు, కాలనీవాసులు పలుసార్లు మ్యాన్ హెూల్ నిర్మించాలని మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్న నేటికీ సమస్య పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు సైతం ఆడుకుంటూ గుంతలో పడి ప్రమాదాలు జరగవచ్చని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలు మ్యాన్ హెూల్ కోసం భారీ గుంత తవ్వి నిర్మించే విషయం గుర్తుందా లేదా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుందని కాలనీవాసులు పేర్కొంటూన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి త్వరితగతిన మ్యాన్ హెూల్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని రోడ్డుపై రాకపోకలు, ప్రజలు నడిచి వెళ్లే విధంగా చూడాలని కోరుతున్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడిని సన్మానించిన గ్రామస్తులు

**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 9:–** మిర్యాలగూడ మండలం కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో గోలి కృష్ణ గత 9 సంవత్సరాల నుండి పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్ళారు. విద్యార్థులకు సారు చేసిన సేవలను గుర్తించి గ్రామ పెద్దలు పిలిచి సోమవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. పాఠశాల నుండి 50 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు సెలెక్ట్ కావడం జరిగిందన్నారు. సన్మాన కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలునాయక్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాసు, సన్మాన గ్రహీత గోలి కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న , గ్రామ పెద్దలు అయోధ్య, భాస్కర్, వెంకటేశ్వర్లు, సైదులు విద్యార్థల తల్లిదండ్రులు గ్రామస్తులు ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామికి అభిషేకాలతో మార్మోగిన పొట్లపహాడ్ గ్రామం





**పెన్‌పహాడ్ ప్రతినిధి డిసెంబర్ 9(నవభూమి)** మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో అయ్యప్ప దీక్షా స్వాములు శరణు ఘోషతో పొట్లపహాడ్ గ్రామంలో మార్మోగింది సోమవారం మధ్యాహ్నం గ్రామములో భారీగా కలిశాలతో నగర సంకీర్తన ప్రారంభమైన రాత్రి అంగరంగ వైభవంగా మహా పడిపూజ తెల్లవారుజాము వరకు ప్రత్యేక సెట్టింగులతో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణంలో విగ్నేశ్వర స్వామి సుబ్రహ్మణ్యస్వామి అయ్యప్ప స్వామి దివ్యమూర్తులకు సీనియర్ గురు స్వామి నారాయణ వెంకటరెడ్డి దాచారం వెంకట్ రావణ్ గురు స్వాములచే వేదమంత్రాల మధ్య శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి అభిషేకాలు చేపట్టారు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో భారీగా నగర సంకీర్తన అయ్యప్ప స్వాములు సోమవారం మధ్యాహ్నం స్వాములకు అన్నదాన కార్యక్రమం రాత్రి పూజ అనంతరం అల్పాహార కార్యక్రమం ఏర్పాటు చేసినారు అయ్యప్ప స్వాములు మాలాధారణ స్వాములు భజన పరులు గ్రామ ప్రజలు వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు, పాల్గొన్నారు మాల ధారణ స్వాములు రామినేని ఆనంద్ గురుస్వామి, ఎల్లావుల యాదగిరి, గంగారపు నాగయ్య, నారాయణ రాజ్యలక్ష్మి ఎగ్గడి మంగమ్మ, సుంకరి అరుణ, నారాయణ పద్మ ఎగ్గడి హైమావతి, ఎగ్గడి రామకృష్ణ, మామిడి సైదులు, బోడ సైదులు గౌడ్, కారింగుల రాజు భీంపంగి వెంకన్న పాల్గొన్నారు.

# ఎంజెపి విదేశీ విద్య నిధి పథకానికి నిధులు విడుదల చేయాలని సిఎం రేవంత్ రెడ్డికి బిబీసీ నేత లింగంగౌడ్ లేఖ




**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 9:** వెనుకబడిన కులాల విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఉద్దేశించి ప్రవేశ పెట్టిన మహాత్మ జ్యోతిబాపూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకానికి నిధులు విడుదల చేయకపోవడం తో విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న బీసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నిధులు విడుదల చేసి ఆదుకోవాలని సిఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకం అమలవుతుందన్న ఆశతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ విదేశాల్లో తమ పిల్లలను వివిధ కోర్సుల్లో విదేశీ విద్యాలయాల్లో చేర్పించారని రెండు సంవత్సరాలుగా ఈ పథకాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఒక అనాధ శాఖగా మారిందని లింగంగౌడ్ ద్వజమెత్తారు. బీసీ సంక్షేమ శాఖ నిర్లక్ష్య ధోరణితో విదేశాలకు వెళ్లిన విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని సిఎం వెంటనే జోక్యం చేసుకొని నిధులు విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# ఎస్ఎల్బీసీ ఆలస్యానికి కారకులను వెల్లడిస్తా: జగదీశ్



**నల్లగొండ, –నవభూమి:** శ్రీశైలం సొరంగ మార్గం ప్రాజెక్టు పనులు ఆలస్యం కావడానికి కారకులు ఎవరో సాక్ష్యాధారాలతో త్వరలో ప్రజల ముందు పెడతామని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఎల్బీసీకి ద్రోహంచేయడంలో భాగంగా కుట్రపూరితంగా ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా టీబీఎం మిషన్‌ను తీసుకవచ్చారని ఆరోపించారు. నల్లగొండను సర్వనాశనం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని, వ్యవసాయాన్ని దెబ్బతీస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 7న జిల్లాలో ప్రారంభించిన అభివృద్ధి పనులన్నీ ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క అభివృద్ధి పనికి కూడా నిధులు కేటాయించలేదన్నారు. సీఎంతో కొత్త పనులకు శంకుస్థాపనలు చేయించే దమ్ము మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డిలకు లేదన్నారు. దేశంలో అతిపెద్దదైన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను కేసీఆర్ ముందు చూపుతో చేపట్టి 2027నాటికి 24వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి చేరుకోవాలని టార్గెట్‌గా పనిచేశారన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ఫ్లోరైడ్ మహమ్మారి విజృంభించిందన్నారు. అలాంటి మహమ్మారిని కేసీఆర్ మిషన్ భగీరథ నీటితో రూపుమాపారన్నారు. రాష్ట్రంలో రూ.30వేల కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉండగా కేవలం రూ.12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. తమ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను రేవంత్ రెడ్డి తన ఖాతాలో వేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. కేసీఆర్ పాలనలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు గోదావరి జలాలను తీసుకవస్తే ప్రస్తుతం ఆ నీళ్లు రాకుండా చేశారన్నారు. మంత్రుల జేబులు నిండాయి తప్ప కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమి లేదన్నారు. సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నల్లమోతు భాస్కర్‌రావు, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, నోముల భగత్, నాయకులు కటికం సత్తయ్యగౌడ్, బొర్ర సుధాకర్, రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, మాలె శరణ్యరెడ్డి, మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, బోనగిరి దేవేందర్, కరీంపాషా, కొండూ రు సత్యనారాయణ, ఐతగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, మారగోని గణేష్, మెరుగు గోపి తదితరులు పాల్గొన్నారు. కాలం వెల్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సూర్యాపేట(కలెక్టరేట్): కళ్లబొల్లి మాటలతో ప్రజలను మోసగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కా లం వెల్లదీస్తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బి.లింగయ్యయాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మా ట్లాడారు. 2014కు ముందు తర్వాత ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడాలని కాంగ్రెస్ మంత్రులకు సూచించా రు. ఉమ్మడి నల్లగొండ జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసింది మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీషరెడ్డి అని కొనియాడారు. జగదీషరెడ్డి ఏకలింగం కాదని కాంగ్రెస్ పాలిట ఏకే 47అని స్పష్టం చేశారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మునిసిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, నాయకులు నిమ్మల శ్రీనివాసగౌడ్, నెమ్మాది భిక్షం, నర్సింహారావు, బూర బాలసైదులుగౌడ్, లవకుశ, షకీల్ పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా సస్యశ్యామలమే లక్ష్యం

**నల్లగొండ –నవభూమి:** ఇందిరమ్మ రాజ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తాం.. జిల్లాలో గత పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన అన్ని సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యక్రమంలో పూర్తి చేస్తాం.. ఏడాది కాలంలో గత ప్రభుత్వం చేసిన అప్పు లు తీర్చుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్తాం.. అని పేర్కొంటున్న భారీ నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ విశేషాలు..రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల ఏర్పాటు అనివార్యం. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా మేం తక్కువ వ్యయంతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టులు, పథకాలు రూపొందిస్తున్నాం. ఈ మేరకు కార్యాచరణ అమలు చేస్తున్నాం.